# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# దావీదు గొఱ్ఱెల కాపరి



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Lazarus

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

చాలాకాలం క్రితం ఇశ్రాయేలు దేశమును సౌలు పరిపాలించే దినములలో దావీదు అనే బాలుడు తన తండ్రి మందలను మేపడంలో తన ఏడుగురు సహోదరులకు సహాయపడేవాడు.



దావీదు చిన్నవాడైనప్పటికి అతడు ఎంతో బలశాలి మరియు ధైర్యశాలి . దావీదు దేవుని ప్రేమించి ఆయనయందు నమ్మికయుంచాడు. దావీదు బేత్లేహేములో జీవించాడు.



ఒకసారి సింహము తన మందలోఉన్న గొఱ్ఱెను తినుటకు ప్రయత్నించగా దావీదు ఆ సింహముతో పోరాడి గొఱ్ఱెపిల్లను దానినోటనుండి విడిపించి దానిగడ్డమును పట్టుకొని చంపివేశాడు. తనకు సహాయం చేసినది దేవుడేనని దావీదుకు తెలుసు.




సౌలు గురించి
ప్రవక్తయైన సమూయేలు
విచారించుచుండగా
దేవుడు- ఎంతకాలము నీవు
సౌలుగురించి దుఃఖింతువు?

"నేను నిన్ను యెష్షయి వద్దకు పంపుచున్నాను, అతని
కుమారులలో ఒకనిని రాజుగా అభిషేకించు“
అని సమూయేలుతో చెప్పాడు.
ఈ యెష్షయి దావీదుకు తండ్రి.



తాను మరియొకరాజును అభిషేకించుటకు
వెళ్ళుతున్నాడని సౌలుకు తెలిస్తే
అతడు చంపుతాడని తెలిసికూడా
సమూయేలు దేవునికి విధేయత
చూపించాడు.





సమూయేలు వచ్చినపుడు యెష్షయి తన కుమారులందరిని సమూయేలు వద్దకు తెచ్చి అతని ముందు నిలబెట్టాడు. అప్పుడు సమూయేలు యెష్షయితో "వీరిలో ఎవరినికూడా దేవుడు రాజుగా  కోరుకోనలేదు, ఇంకా రావలసినవారెవరైనా ఉన్నారా అని అడిగినప్పుడు దావీదు అను చిన్నవాడు ఉన్నాడు.



వాడు గొఱ్ఱెలను
మేపుతున్నాడు అని యెష్షయి
సమూయేలుతో చెప్పాడు.
దావీదును సమూయేలు
ముందుకు తెచ్చినప్పుడు
దేవుడు సమూయేలుతో–
"నేను కోరుకున్నవాడితడే,
నీవు లేచి అతనిని రాజుగా
అభిషేకించమని చెప్పాడు."

దేవుని ఆత్మ సౌలును విడిచిపెట్టగా దురాత్మవచ్చి సౌలును భయపెట్టింది. సితారాను చమత్కారముగా వాయింపగలగిన ఒకనిని తెచ్చి ఈ సమస్యను పరిష్కరించాలని సౌలు సేవకులు అనుకున్నారు.



ఆ సేవకులలో ఒకనికి సితారాను
బాగుగా వాయింపగల ఒక
యౌవ్వనుడి గురించి
తెలుసు. అతడు
ఎవరోకాదు,
దావీదు.



దావీదు సితారాను వాయించినప్పుడెల్ల దురాత్మ సౌలును విడిచిపెట్టివెళ్ళేది. దావీదును తనయొద్దనే ఉంచమని సౌలు యెష్షయిని అడిగాడు. సౌలుమీదకు దురాత్మ వచ్చిన ప్రతిసారి దావీదు సితారాను వాయించేవాడు, అది సౌలుకు ఎంతో సహాయకరంగా ఉంది.



దావీదు తన యింటికి వెళ్లిన తరువాత ఫిలీష్తీయులు యుద్ధము చేయుటకై ఇశ్రాయేలు దేశముపై దండెత్తి వచ్చారు. దావీదు సహోదరులు సౌలు సైన్యములో ఉన్నారు. యుద్ధములో తన కుమారుల యోగక్షేమములు తెలుసుకొనుటకు యెష్షయి తన కుమారుడైన దావీదును అతని సహోదరులవద్దకు పంపాడు మరియు వారికి కొన్నిభోజన పదార్ధములను దావీదు చేత పంపించాడు.



ఫిలిష్తీయులలో గొల్యాతు అను ఒక గొప్ప శూరుని చూచి ఇశ్రాయేలీయులందరూ బహుగా భయపడ్డారు.



"మీలో ఒకనిని ఏర్పరచుకొని నాతో పోట్లాడుటకు పంపండి" అని అతడు ఇశ్రాయేలీయులను సవాలు చేశాడు. "అతడు నాతో పోట్లాడి నన్ను చంపగలిగిన యెడల మేమందరము మీకు దాసులగుదుము; ...



... నేనతని జయించిన యెడల మీరందరూ
మాకు దాసులగుదురు" అని చెప్పుచువచ్చాడు."
ఇశ్రాయేలీయులందరూ ఆ ఫిలిష్తీయుని
చూచి బహు భీతినొందారు.



అప్పుడు దావీదు సౌలుతో- "ఈ ఫిలిష్తీయునిబట్టి ఎవరిమనస్సును క్రుంగనిమిత్తములేదు; మీ దాసుడనైన నేను ఆ ఫిలిష్తీయునితో యుద్ధము చేస్తాను" అని అన్నాడు. అప్పుడు సౌలు తన యుద్ధవస్త్రములను దావీదుకు తొడిగించాడు. కాని దావీదు అవి తనకు వాడుక లేదని చెప్పి తన వడిసెలను మరియు ఏటిలో నుండి అయిదు నున్నటి రాళ్ళను ఏరుకొని తన సంచిలో వేసుకొన్నాడు.



ఏ ఆయుధములు లేక తనయొద్దకు వచ్చుచున్న బాలుడైన దావీదును అతడు చూచి తృణీకరించి "నీ మాంసమును ఆకాశ పక్షులకును భూమృగములకును ఇత్తునని" చెప్పాడు.



అప్పుడు దావీదు- "జీవముగల దేవుని పేరట" నేను
నీమీదికి వచ్చుచున్నాను. ఈ దినమున దేవుడు నిన్ను
నా చేతికి అప్పగించును
... యుద్ధము
యెహోవాదే" అని
ఆ ఫిలిష్తీయునికి
సమాధానమిచ్చాడు.



అప్పుడు దావీదు గొల్యాతు వైపు పరుగెత్తి తన
సంచిలో చెయ్యివేసి అందులోనుండి రాయి యొకటి
తీసి వడిసెలతో విసరి
అతని నుదుట మీద
కొట్టగా అతడు
నేలమీద
బోర్లపడ్డాడు.



దావీదు ఆ ఫిలిష్తీయుని ఒరనుండి కత్తిని తీసి అతనిని చంపి వాడి తలను తెగనరికాడు. తమ శూరుడు చనిపోవుట చూచి ఫిలిష్తీయులందరూ ప్రాణభయముతో పారిపోయారు.



తన వద్దకు దురాత్మ
వచ్చినపుడు సితారా
వాయించినది దావీదే అనే
విషయాన్ని సౌలు
మరిచిపోయాడు. సౌలు
దావీదును తన సైన్యముపై
సహస్రాధిపతిగా
చేశాడు.





ప్రజలు దావీదును స్తుతింపగా సౌలు దావీదుపై అసూయను పెంచుకొని- "రాజ్యము తప్ప మరి ఏమి అతడు తీసికొనగలడు అని అనుకొన్నాడు." కాబట్టి ఆరోజునుండి సౌలు దావీదుపై విషపుచూపు నిలిపాడు.





మరియొకసారి సౌలుపైకి దురాత్మరాగా
దావీదు సితారాను వాయించి అతనిని బాగుచేశాడు.
మూడుసార్లు సౌలు దావీదును చంపుటకు
ఈటెను
విసిరాడు.



తనకు తగలకుండ దావీదు తప్పించుకొన్నాడు. దేవుడు దావీదుకు తోడుగా ఉండడం చూసి సౌలు మరింత భయపడ్డాడు.



కాని సౌలు కుమారుడైన యోనాతాను
దావీదును ఎంతో ప్రేమించాడు. "నా
తండ్రి నిన్ను చంపచూస్తున్నాడు" అని
అతడు దావీదును హెచ్చరించాడు,
కనుక దావీదు తప్పించుకొన్నాడు.



దావీదు భార్య ఒక గృహదేవత బొమ్మను మంచము మీదపెట్టి మధ్యరాత్రివేళ దావీదును కిటికిగుండా దించి పంపివేసింది. ఉదయమున సౌలు సేవకులు దావీదును చంపుటకు రాగా అక్కడ దావీదు కనబడలేదు.



సౌలుయొద్దనుండి పారిపోకముందు దావీదు యోనాతానులు యిద్దరూ ఒక నిబంధనను చేసుకొన్నారు. ఒకరికొకరు సహాయము చేసుకొనేలా వారిద్దరూ వాగ్దానము చేసుకొన్నారు.



దావీదు యోనాతాను వద్ద సెలవు తీసుకొని సౌలునుండి తనను కాపాడుకొనుటకు సురక్షిత స్థలమునకు వెళ్ళాడు.



దావీదు గొఱ్ఱెల కాపరి

ఈ కథను మనము బైబిలులో

1 సమూయేలు 16-20 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైె దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్గు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16